


## సమస్యల పరిష్కారంలో రెవెన్యూ సదస్సులు కీలకం


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 04 జూన్, 2025 | పేజీలు : 08


### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో..
# భూ సర్వే ప్రక్రియ



**పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రైవేటు సర్వేయర్లకు లైసెన్స్ అందించేందుకు అవసరమైన శిక్షణ సజావుగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం భూ క్రయ విక్రయాలకు, మ్యూటేషన్ కోసం తప్పనిసరిగా భూమి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి భూ సర్వే నిర్వహించే మ్యాప్ తయారు చేసేందుకు ప్రైవేట్ సర్వేలకు ప్రభుత్వం అనుమతి అందిస్తూ లైసెన్స్ విధానాన్ని ప్రవేశ పెడుతుందని, ఇందులో భాగంగా ముందస్తుగా 6000 లకు పైగా ప్రైవేట్ సర్వేలకు లైసెన్స్ జారీ చేసేందుకు ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో రెండు బ్యాచ్ లలో 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు భూ భారతి చట్టం , ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే పద్దతుల పై మే 26 నుంచి జూలై 26 పాటు రెండు నెలలు సుదీర్ఘంగా శిక్షణ అందిస్తామని, శిక్షణ అనంతరం ప్రైవేట్ సర్వేయర్లకు ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుందని, ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు సర్వేయర్ల అవసరం చాలా ఉంటుందని, శిక్షణ సజావుగా సంపూర్ణంగా అందేలా అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిప్యూటీ ఐఓఎస్ గణపతి, రఘుపతి అనిల్‌పాల్గొన్నారు.

# ‘భూభారతి’తోనే సమస్యలు పరిష్కారం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూదార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు

# ఎంపిడిఒ వైఖరిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**చిగురుమామిడి మండలంలోని అర్హులైన పేదలను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడంలో, రాజీవ్ యువ వికాస్ పథకంలో లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ నేతల జోక్యం తగదని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామిలు అన్నారు. అధికార పార్టీ నేతలకు అండగా నిలుస్తూ అర్హులైన వారిని ఎంపిక చేయడంలో ఎంపిడివో నిర్లక్ష్య వైఖరిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ మండల సమితి కార్యాలయం అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్‌లో సిపిఐ నాయకులు విలేకరుల సమావేశం జరిగింది. విలేకరుల సమావేశంలో లక్ష్మారెడ్డి, స్వామిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నప్పటికీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో గ్రామ ప్రత్యేక అధికారితో వేసినప్పటికీ గ్రామసభలు నిర్వహించకుండా అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వారికే ఇండ్లు మంజూరు చేశారని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని, అనేకమందికి సొంత ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నప్పటికీ వారికి మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలోనూ గ్రామాల్లో ఇండ్లు ఇప్పిస్తామని కొంతమంది దళారులు లబ్దిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోందని, గ్రామాల్లో అధికారుల నియంత్రణ కొరవడిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం వల్ల గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, అనేక మంది ధరఖాస్తులు చేసుకున్నప్పటికీ వాటి పరిశీలన కోసం గత వారం రోజులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సెలక్షన్ల పేరుతో అర్ధరాత్రి దాకా మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులను తన చాంబర్‌లో కూర్చోబెట్టుకుని సెలక్షన్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. లబ్దిదారుల ఎంపిక కోసం జిల్లా స్థాయి అధికారి మండలంలో ఉన్న అదికారులు ఎంపిక చేయకుండా ఎంపిడివో కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేయడంపై అర్హులైన వారికి రాకుండా కాంగ్రెస్ అనుకూల వ్యక్తులకు మాత్రమే ఈ పథకం వర్తించే అవకాశం ఉందన్నారు. పార్టీలకతీతంగా జరగాల్సిన ఎంపికలో అధికార పార్టీ నేతల హస్తం ఉండడం సరికాదన్నారు. లబ్దిదారుల ఎంపికపై ఎంపిడివో వ్యవహారశైలిపై కలెక్టర్, జడ్పి సీఈవోలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి గోలి బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ బదలాయింపుల మార్పులపై అర్జీలు




**ప్రజాపక్షం/ ఖానాపూర్ రూరల్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి సదస్సులలో సమస్యలు సత్వరంగా పరిష్కారం అవుతాయి.ఆర్డీవో రత్నకళ్యాణి అన్నారు. ఖానాపూర్ మండలం సింగపూర్,గోండుగూడ, శ్రీరాములు తండా గ్రామాలకు సంబంధించిన భూభారతి సదస్సును సింగపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం నిర్వహించడం జరిగిందని ఎమ్మార్వో సుజాత తెలిపారు.ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువగా లావోని పట్టాలు ఉన్నందున భూమి గల వారి కుటుంబ సభ్యుల నుండి ఇంటిపేర్ల మార్పు,ఒకరి పేరు నుండి ఇంకోక పేరుతో భూభాదలాయింపుల మార్పుల అంశాలు ఎక్కువగా వచ్చాయని తెలిపారు.ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో గ్రామంలో భూభారతి నిర్వహణను పరీక్షించి,ఎలాంటి సమస్యలు ఉన్న త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ,జూనియర్ అసిస్టెంట్ లు శ్రీనివాస్,రజిత,లక్ష్మి ,భూలక్ష్మి ,వీఆర్ఏలు గంగన్న, గ్రామ మాజీ సర్పంచ్లు రామకృష్ణ,షేక్ హైదర్, కొమరేష్, అలుగుల శంకర్ తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో ప్రత్యేక భద్రత



**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి బెల్లంపల్లి రీజియన్‌లోని అన్ని బొగ్గు గనులు, విభాగాల్లో ఘోర ప్రమాదాల నివారణకు ప్రత్యేక భద్రతా అవగాహన డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు జిఎం సేఫ్టీ రఘుకుమార్ తెలిపారు. గతంలో 2023, 2024 జూన్ నెలల్లో నిర్వహించిన భద్రతా డ్రైవ్‌లను అనుసరించి ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా కెకె ఒసిపిలో భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రఘుకుమార్ మాట్లాడుతూ గనిలో పనిచేసే ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాద నివారణ కోసం వ్యక్తిగత బాధ్యతను గుర్తుంచుకోవాలని, ప్రమాదం గుర్తించడం, నివారించడంపై అవగాహన పెంపొందించుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. కెకె ఒసిపిలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఓఎం రవీందర్, మేనేజర్ కె. రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకట వంశీధర్, ఎఐటియుసి ఫిట్ సెక్రెటరీ మర్రి కుమారస్వామి, సిఎంఒఎఐ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై జవ్వాజి అనిల్ జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఇల్లందకుంట ఎంపివో రాజేశ్వర్‌రావు విచారణ చేపట్టారు. సిరిసేడు గ్రామ పంచాయతీలో గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకుష్, గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న వెంకటేశ్వర్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని విచారణలో తేలినందున పంచాయతీ రికార్డ్స్ సీజ్ చేసి జిల్లా పంచాయతీ అధికారికి పూర్తి నివేదిక పంపిస్తామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నివేదిక ఆధారంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## నాణ్యమైన విత్తనాల వాడకంతోనే దిగుబడులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** నాణ్యమైన విత్తనాల వాడకం ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమని మండల వ్యవసాయ శాఖ అధికారిని కరుణ పేర్కొన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి మండల నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సైలా నాయక్ పాల్గొని విత్తనాల ప్రాముఖ్యత పంట సాగు మెలకువలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.నాణ్యమైన విత్తనాలు వాడితే పది నుంచి పదిహేను శాతం దిగుబడి పెంచుకోవచ్చునని ఆయన సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని కరుణ మాట్లాడుతూ ,ప్రతి గ్రామం నుండి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి నాణ్యమైన వరి,పెసర విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .విత్తన ఉత్పత్తిపై ఎంపిక చేసిన రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు ,వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తారని తద్వారా రానున్న రెండు మూడేండ్లలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓకరుణ, వ్యవసాయ విస్తరణాధికారులు అశ్విని , సంధ్య ,శివ లీల ,గంగాధర్ ,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి పట్టణంలోని 110 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎన్టీఆర్ చౌరస్తాలో చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్య, కొట్టె అశోక్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, గుంటి స్వరూప, కనుమల్ల రాజశేఖర్, నల్లాల అఖిల్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# సికెఎం కళాశాల స్వర్ణోత్సవ పునః సమ్మేళనం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన చంద్రకాంతయ్య మెమోరియల్ కాలేజి(సి కె ఎం)1969 స్థాపించబడి ఎందరో మేధావులను, కవులను, ఉన్నత విద్య నేర్పింది.ఇట్టి కళాశాలలో తెలంగాణ గాంధీజీ అని కొనియాడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రిన్సిపాల్ గా పని చేసిన కాలంలో మొట్ట మొదటిసారిగా కోఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థినులకు డిగ్రీ స్థాయిలో బి.కామ్ విద్య అందించడం, మొట్ట మొదటి సారిగా విద్యార్థి గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించడం కళాశాలకు వన్నె తేవడం ఒక గర్వకారణం. అలాగే ప్రముఖ వామపక్షాల



భావజాల మేధావి పి.వర వర రావు కూడా ఈ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేసి తెలుగు సాహిత్యం పట్ల మమకారం పెంచడం జరిగింది. అటువంటి ఘన చరిత్ర గల కళాశాలలో చదివిన వారిలో చాలా మంది సింగరేణి ఉద్యోగులుగా ఉన్నారు. వారిలో మాజీ సాజాక్ నాయకుడు, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మడిపెల్లి బాబు రావు కూడా ఇదే కళాశాల విద్యార్థి.ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన చదివినవారు దేశ, విదేశాల్లో స్థిరపడ్డవారు యాభై సంవత్సరాల తరువాత ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ తలలో దాచుకున్న విద్యార్థులందరు కలుసుకోవడం సి కె ఎం కాలేజ్ లో నేర్చిన విద్య అని మడిపెల్లి బాబు రావు తెలిపారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నాణ్యమైన విత్తనాల ద్వారా నే రైతన్నలకు అధిక దిగుబడి అందుతుందని అందుకే నాణ్యమైన విత్తనాలు రైతన్నకు నేస్తంగా పరిగణించబడతాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి అందజేయడం జరుగుతుందన్నారు. సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు,చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పద్మ,రాజు,ప్రశాంత్, రవి తేజ,స్వప్న,సౌమ్య వివిధ గ్రామాల రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడవిశ్రీరాంపూర్‌ను దత్తత తీసుకున్న కృషి విజ్ఞానకేంద్రం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని కృషి విజ్ఞాన కేంద్రం వారు దత్తత తీసుకున్నారు. మంగళవారం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్. ఏ. శ్రీనివాస్ హెడ్ కెవికె. డాక్టర్ అర్చన ఎస్ఎంఎస్ అనిమల్ హస్బంఁడ్రీ. డాక్టర్. నీరజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐ సి ఏ ఆర్ హైదరాబాద్. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ. ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు సాధారణంగా ఎప్పుడు వేసి వరి పంట కాకుండా ఇతర కూరగాయలు, చిరుధాన్యాలు పప్పు దినుసుల పంటలు సాగు చేస్తూ రైతులు మంచి లాభాలు ఆర్జించి ఆర్థికంగా ఎదగాలని పెరటి కోళ్ల పెంపకం,పౌల్ట్రీ ఫార్మ్స్ ద్వారా



గొర్రెలు, ఆవులు, బర్రెలు పెంచి వాటి ద్వారా ఆర్థికంగా రైతు లాభం పొందవచ్చని ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. అలాగే ఈ గ్రామాన్ని మూడు సంవత్సరాలు దత్తత తీసుకోవడం జరుగుతుందని శాస్త్రవేత్తలు శ్రీనివాస్ తెలిపారు.ఏఈఓ శ్రీలేఖ, సెక్రటరీ మల్లేశ్వరి, విద్యా కమిటీ చైర్మన్ చిగురు స్రవంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగల్ విండో డైరెక్టర్ పోతుపెద్ది రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతోనే అధిక లాభాలొస్తాయి..

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ముత్తారం,మచ్చుపేట, అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో వ్యవసాయ శాఖ, కెవికె రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే ముందస్తు ఖరీఫ్ రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కి సిద్ధంగా ఉండాలన్నారు. వివిధ పంటలు, కొత్త వంగడాలు గురించి రైతులకు వివరించారు.అదేవిధంగా సహజ వ్యవసాయ సాగు పద్ధతులు, ముందస్తు సాగు విధానం గురించి ప్రత్యేకంగా వివరించారు. అదేవిధంగా అధీకృత విత్తన షాప్ లోనే విత్తనాలు కొనుగోళ్లు చేయాలన్నారు. విత్తన రషీద్ పంట కాలం పూర్తి అయ్యేవరకు దగ్గర భద్రంగా పెట్టుకోవాలన్నారు.అధిక దిగుబడులు ఇచ్చే చీడపీడలు తట్టుకునే విత్తనాలు విత్తుకోవాలన్నారు.విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవాలన్నారు. పశువుల పెడ, కోళ్ళ ఎరువు, తదితర సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. నాటు వేయడానికి ముందు పచ్చిరొట్ట ఎరువు పంటలు వేసి భూమి లో కలియ దున్నాలి అన్నారు. పురుగు మందులు అవసరానికి మించి వాడకూడదు అన్నారు. ఎరువులు యాజమాన్యం చీడపీడల యాజమాన్యం పంట తొలి దశల నుండి యాజమాన్య పద్ధతులు



పాటించాలన్నారు.పాడి పశు సమృద్ధి ఎలా చేసుకోవాలి అని వివరించారు. ముఖ్యంగా వివిధ పథకాలు వాటిని ఆలా వినియోగించుకోవాలో రైతులకు వివరించారు. మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాస్త్ర వేత్తల సలహాలు సూచనలు పాటించాలి అని అన్నారు. రైతులు పాల్గొని వారి యొక్క సమస్యలను చెప్పి శాస్త్రవేత్తల సలహా సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు డా శ్రీనివాస్, డా.కిరణ్, డా.కె అర్చన బీ.నరేష్ హైదరాబాద్ ఐ సి ఏ ర్ (icar) ప్రధాన శాస్త్ర వేత్తలు డా.గిరీష్ బాబు, డా.లక్ష్మ ణ్, డా. నిరంజన్, సీనియర్ శాస్త్రవేత్త ఎన్ ఎమ్ ఆర్ ఐ మరియు పౌల్ట్రీ రీసెర్చ్ శాస్త్రవేత్తలు, మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. అంజని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జ. అనూష, హార్టికల్చర్ ఆఫీసరు జ్యోతి వ్యవసాయ విస్తరణ అధికారులు హారిక ,శ్రీలేఖ ,మనీషా పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ వల్లే పేదవాడి సొంతింటి కల సాకారం

**ప్రజాపక్షం/జమ్మికుంటః** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముగ్గుపోశారు. ఈ సంధర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజుతో పాటు కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి పొన్నం నేతృత్వంలో హుజురాబాద్ నియోజవకర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆద్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు దశాబ్దకాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండో విడతలో న్యాయం జరుగుతుందన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షుడు బోలవేనా శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు గుర్రపు సంపత్ రెడ్డి, వేల్పుల మేఘన, పర్లపెల్లి స్వప్న తదితరులున్నారు.

## క్రికెట్ టీంకు టీషర్ట్స



**ప్రజాపక్షం/శంకరపట్నంః** మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కౌన్ జీతేగా మానకొండూర్ నియోజకవర్గం స్థాయి క్రికెట్ కప్‌లో పాల్గొనే శంకరపట్నం మండలం చోటు ఎక్స్ ఐ క్రికెట్ టీంకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ టీషర్ట్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమానికి కేశవపట్నం గ్రామ శాఖ అద్యక్షుడు మొలంగూరి సదానందం గౌడ్, నాయకులు గొడిశాల శ్రీకాంత్, గొడిశాల ప్రవీణ్, ప్రశాంత్, బిసి సంఘం మండల అధ్యక్షుడు అభిలాష్ గౌడ్, నాయకులు, క్రీడాకారులు తదితరులున్నారు.

## విత్తన కిట్‌లు పంపిణీ




**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని రైతులకు నాణ్యమైన విత్తనం అందించడంలో బాగంగా గ్రామంలో విత్తన స్వయం సమృద్ధి సాధించడం కోసం ప్రభుత్వం ఏ.ఆర్.ఎస్ కునారం వారి నుండి 30, వరి, 15 పెసర( వెరైటీ వారిగా మినికిట్‌లను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైంటిస్టు ఏ.ఆర్.ఎస్ కరీంనగర్ మధుకర్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ అల్లాడి యాదగిరి రావు,మండల వ్యవసాయ అధికారి జే. అనుష, వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, శ్రీలేఖ, హారిక తో పాటు రైతులు పాల్గొన్నారు.

# 'భూ భారతి'తోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## వరి,పెసర విత్తనాలు సరఫరా

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ 3న రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు పంపిణీ చేశారు. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి , నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో, అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి, ఏఎంసీ ఛైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఏఎంసీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ , విద్యాసాగర్ వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

### వీర్నపల్లిలో..

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, "నాణ్యమైన విత్తనంరైతన్నకు నేస్తం" కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్ రైతులకు విత్తనాలను పంపిణీ చేసారు. నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి సాధ్యం అవుతుందని, రైతును రాజును చేయడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ చిరంజీవి వ్యవసాయ కళాశాల జిల్లెల్ల, ఏఎంసీ డైరెక్టర్ చంద్రమౌళి, మదన్‌లాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, మండల నాయకులు కాంతయ్య, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దాసరిపూర్ణిమగణేష్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సఫాయి కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.గొల్లపల్లి గ్రామస్థులకు ఏ ఆపద వచ్చినా గ్రామ మాజీ వార్డు సభ్యులు దంపతులు ఇద్దరు గత ప్రభుత్వంలో పనిచేసి గుర్తింపును తెచ్చుకున్నారు.గ్రామ ప్రజలంటే సమస్యలపై ఆసక్తిని చూపే గణేష్‌పూర్ణిమ దంపతులకు పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వి వి రావు పేట, వాల్గొండా గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సమస్యలున్న రైతులు పట్టా పాస్ బుక్, సాదా బైనామా, జిరాక్స్‌తో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో తహసీల్దార్ అంబటి రజిత ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్డీవో రమేష్ బాబు హాజరయ్యారు. పలువురు రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందజేశారు. మొత్తంగా 155 అప్లికేషన్లు రాగా అందులో ఎక్కువగాసాదాబైనామాలకు 55, విరాసత్‌కు 14, ఎక్కువ తక్కువ భూములు16సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు.



**చొప్పదండి:** భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి సదస్సు ఎంతగానో దోహద పడుతుందని చొప్పదండి ఎమ్మార్వో నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం చొప్పదండి మండలంలోని భూపాలపట్నంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, భూపాలపట్నం మాజీ సర్పంచులు మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి దేవిడ్, మాజీ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రమేష్, మావురపు రాములున్నారు.

**జమ్మికుంట:** జమ్మికుంటమండలంలోని విలాసాగర్ గ్రామం




లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వివిధ భూ సమస్యలపై మొత్తం 71 దరఖాస్తులు స్వీకరించారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి సదస్సును పర్యవేక్షించారు.తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్,



ఎంపిఎస్‌వో, సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

**ముత్తారం :** భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు.మంగళవారం ముత్తారం మండలంలో ఓడేడు, లక్కారం గ్రామాల్లో భూభారతి గ్రామసభలు నిర్వహించారు.



రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, రాజబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి, కొండాపూర్ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ సురేష్ నేతృత్వంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. ఆర్ఐ రఘు, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది దేవయ్య, తాడేపు ఎల్లం, సింగిల్ విండో డైరెక్టర్ గాడిచర్ల రామచంద్రం, ఏఎంసి చైర్మన్ కొమ్మేట రాజమల్లు, రాజలింగం శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఎల్లుపల్లి, పుట్నూర్ గ్రామాల్లో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల భూ హక్కుల రిజిస్ట్రేషన్, భూ సర్వే, మ్యాపింగ్, రైతులకు భూమిపై హక్కు రికార్డులు, న్యాయపరంగా భూమి పంపిణీ, పట్టాదారు హక్కుల పరిరక్షణ మెరుగుపరచడం, వ్యవసాయాన్ని పునరుజ్జీవింపచేయడం వంటి ప్రయోజనాలను భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి ద్వారా చేకూరే మేలు గురించి ప్రజలు, రైతులకు తహసీల్దారు సునీత వివరించారు. రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి, తహసీల్, వ్యవసాయశాఖ అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా పాలకుర్తిలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ ఇ.రజనీకాంత్ ఉచితంగా అందజేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలు, విత్తన కిట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పంపిణీ చేశారు. మండల వ్యవసాయధికారి బండి ప్రమోద్‌కుమార్, విస్తీర్ణాధికారులు బి.శశిధర్, ఎం. యోజన, జె.సుష్మాలు పాల్గొన్నారు.



**రామగుండం :** భూభారతితో రైతుల భూ సమస్యలు పారదర్శకంగా పరిష్కారం కానున్నాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌అన్నారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఎగ్లాస్‌పూర్, విలేజి అంతర్గాం, రామగుండం మండలంలోని మల్యాలపల్లి గ్రామాల్లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఎమ్మెల్యే, తహసీల్దారు తూము రవీందర్ పటేల్, దత్తుప్రసాద్ వివరించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, నాయబ్ తహసీల్దారు ఎం.తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్రు హన్మాన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, నాయకులు సిరిశెట్టి సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** భూ భారతి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నా



రు. ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ బిఎస్‌ఎస్ వరప్రసాద్, ఆర్ఐ రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెల సంరక్షణకు పకడ్బందీ చర్యలు



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో అకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి కోడెలు ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలుమార్లు తనిఖీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటున్నారు.పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తున్నారు. గోశాల ఆవరణలో గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పారిశుధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు.

## రాబోయే కాలంలో బిఆర్‌ఎస్‌దే అధికారం : చల్మెడ

**ప్రజాపక్షం / వేములవాడ టౌన్:** రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుల నుండి నాయకులందరు బిఆర్ఎస్ సైనికులుగా మారి రాబోయే ఎన్నికల్లో వారి సత్తా చూపించాలన్నారు. గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో చేసిన పనులను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ప్రతి వార్డు నుండి నాయకులందరినీ వారి వార్డు సమస్యలపై మాట్లాడించారు. అనంతరం వారు సలహాలను కూడా తీసుకొని ఏ విధంగా ముందుకు పోవాలో వివరించారు. మొదటి కర్తవ్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సీనియర్ నాయకుల సలహాలు పార్టీకి అవసరమన్నారు. త్వరలోనే బూత్ స్థాయి, పట్టణ కమిటీలను వేసుకుందామన్నారు. సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారంకుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనుకయ్య, కొండ నర్సయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్ పాషా, చేపూరి రవీందర్, భాస్కర్ రావు, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, ముద్రకోల వెంకటేశం, మల్లేశం ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో టియుసిఐ రాష్ట్రమహాసభల లోగో ఆవిష్కరణ

టి.యు.సి.ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి.యు.సి.ఐ) రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22న నిజామాబాద్ నగరంలో జరుగుతాయని ఈ సభలను జయప్రదం చేయాలని టియుసిఐ రాష్ట్ర కమిటీ ముద్రించిన లోగోలు మంగళవారం రోజున జిల్లా కేంద్రం భగత్ సింగ్ భవన్‌లో లోగో ఆవిష్కరణ చేశారు. టియుసిఐ రాష్ట్ర ఉపా ధ్యక్షులు కె.రాజన్న మాట్లాడుతూ కార్మిక ఉద్యమాలకు పోరాటాలను అనేక రంగాలకు విస్తరించి కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై, ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు సమ్మెలుచేసి కార్మికవర్గానికి అండ గా నిలబడి ఎన్నో విజయాలు సాధించింది. వేతనాల పెంపుకోసం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కార్మిక చట్టాల అమలుకోసం పోరాటం చేస్తుందని తెలిపారు. భారత కార్మికవర్గం స్వతంత్రంకంటే ముందు బ్రిటీష్ ప్రభుత్వపాలనలో కొట్లాడి, పోరాడి సాధించుకున్న చట్టా లను అధికారంలోకి వచ్చిన బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వం, కార్మిక హక్కులను కాలరాస్తూ ఉన్న చట్టాలు అమలు చేయ కుండా పారిశ్రామికవేతలకు, పెట్టుబడిదారుల కు, ధన వంతులకు, అనుకూలమైన చట్టాలను తీసు కొచ్చి కేంద్రం 44 చట్టాలను కుదించి 29 చట్టాలను సవరించే నాలుగు కోడ్లుగా మార్చి పెట్టుబడి దారు లకు, ధనవంతులకు, అను కూలంగా చట్టాలను రూపొందించడంవల్ల 8గంటల పని గంటలను.. రానున్నరోజుల్లో 12గం॥ పని గంటలుగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారు. శ్రమ జీవులను పెట్టు బడి దారులకు బానిసలుగా మార్చబో తున్నది. ఎన్నికష్టాలు వచ్చిన కార్మికవర్గ శ్రేయస్సుకోసం కార్మికవర్గాన్ని సంఘటి తంచేసి, ఎన్నోపోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. భవిష్యత్తు కర్తవ్యాలను రూపొం దించుకుంటామని ఈనెల 20, 21న జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. టి.యు. సి.ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బక్క న్న, ప్రధాన కార్యదర్శి ఆర్.రామ లక్ష్మ ణ్, సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, భూషణ్ గంగన్నలు పాల్గొన్నారు.

# భూపరిష్కారాలకై...భూ భారతి రెవెన్యూ సదస్సులు



**ప్రజాపక్షం/సిర్పూర్ టి:** మండలంలో భూభారతి చట్టం ద్వారా రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించేం దుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. జూన్ 3నుండి 19వ తేదీ వరకు జరిగే ఈ సదస్సుల వివరాలను తహసిల్దార్ రహీముద్దీన్ మంగళవారం అచ్చలి గ్రామ సభలో తెలిపారు. తహసిల్దార్ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 3న అచ్చెలి, ఆరెపల్లి, కేశవపట్నం, భూపాల్‌పట్నం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సదస్సులు జరుగుతాయి. జూన్ 4న రుద్రరాం, చీలపల్లి, పూసుగూడ గ్రామాల్లో, జూన్ 5న చింతకుంట, రావణపల్లి, మేడిపల్లి, లింబుగూడగ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 6న చుంచుపల్లి, నావేగాం గ్రామాల్లో, జూన్ 9న హిరపూర్, వెంకట్రావుపేట్ గ్రామాల్లో, జూన్ 10న వేంపల్లి, హుడికిలి గ్రామాల్లో సదస్సులు ఉంటాయి. జూన్ 11న కొలంగూడ, జక్కాపూర్ గ్రామాల్లో, జూన్ 12న సిర్పూర్ టి, మాకిడి గ్రామాల్లో, జూన్ 13న దుబ్బాగూడ, లక్ష్మీ పూర్ గ్రామాల్లో సదస్సులు జరుగుతాయి. జూన్ 16న పాతట్లగూడ, శివాపూర్, టోంకిని గ్రామాల్లో, జూన్ 17న బెంగాలీ క్యాంప్, పారిగాం గ్రామాల్లో, జూన్ 18న లోనివెల్లి, డోర్ పల్లి గ్రామాల్లో, చివరగా జూన్ 19న కర్జపెల్లి, కొమ్ముగూడ, కంచర్‌పేట్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారని అన్నారు. రైతులు ఈ సభలకు హాజరై తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.



# ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ జన్నారం:** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం గాంధీనగర్‌కు చెందిన గుండారపు రాజేశం గత అక్టోబర్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు మానవత్వం చాటుకున్నారు. 1998 1999 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు తమ వంతుగా కొంత మొత్తం పోగు చేసి, తోటి మిత్రుడు రాజేశం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.31,000 ఆర్థిక సహాయం అందజేశారు. సీమలశ్రీనివాస్, రాజన్నయాదవ్, రఘు, రమేష్‌గౌడ్, శివ రామకృష్ణ, బండారు రాజ కృష్ణ, సతీష్ చంద్ర, చంద్రమౌళి, దేవేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు. తమ మిత్రుడు కష్టకాలంలో ఉన్నప్పుడు చేయూతనందించిన స్నేహితులను పలువురు అభినందించారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన సప్లిమెంటరీ పరీక్షలు



**ప్రజాపక్షం/ సిర్పూర్ టి :** విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం సిర్పూర్ టి మండలంలో ప్రశాంతవాతావరణంలో ప్రారంభమయ్యాని మండల విద్యాధికారి వేణుగోపాల్ తెలిపారు. జూన్ 3న ప్రారంభమైన ఈ పరీక్షలు ఈనెల 13 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. సిర్పూర్ టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. మొదటిరోజు పరీక్షకు 51మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, 40 మంది హాజరయ్యారని వివరించారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని విధిగా హాజరవుతున్నారని, సప్లిమెంటరీ పరీక్షలు ఫలితాలు మెరుగుపరచుకునే మంచి అవకాశంగా, తద్వారా ఉన్నతవిద్యకు మార్గం సుగమమయ్యే విధంగా ఉండాలన్నారు. పరీక్షాకేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట మైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కె. చౌదరి



**ప్రజాపక్షం/ మంచిర్యాల:** బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కె. చౌదరి అన్నారు. జిల్లా విద్యాశాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ సంయుక్తంగా మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మంచిర్యాలలో కెజిబివి, మోడల్ స్కూల్, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, టిఎస్ఆర్ ఐఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకోసం నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. విద్యతోపాటు మాన వతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదల మార్పులు, వాటి పర్యవసనాల గురించి వివరించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించినప్పుడు వ్యక్తిగత విషయాలను చర్చించాలని, అలాగే బాల్యవివాహాలను నిరోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొబైల్ నేటిజీవితంలో భాగమైందని, దానిని వాడటం ద్వారా వచ్చే నష్టాలను విద్యార్థులకు వివరించాలని, సోషల్ మీడియా దారుణాలను విద్యార్థులకు తెలియజేసి వాటినుండి బయటపడేలా ప్రేరేపించాలని మార్గ నిర్దేశం చేశారు. పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 వంటి టోల్ ఫ్రీ నంబర్లను ఉపయోగించేలా విద్యార్థులను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. ప్రజ్వల సంస్థ రిసోర్స్ పర్సన్స్ బిఎన్ఎస్, ఐటిపిఎ, పిఒసిఎస్ఓ, జెజెయాక్ట్‌లపై అవగాహన కల్పించారు. బాధితులపై ఉండే ప్రభావాలు, సైబర్, అక్రమ రవాణా, లఘుచిత్రాలు ద్వారా వివరించారు. శిక్షణ కోర్స్ కోఆర్డినేటర్, జిఇఇసిఒ యశోద, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ సిరాజ్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ అనిల్, కెజిబివి, మోడల్ స్కూల్, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, టిఎస్ఆర్ఐఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కారం కొరకు భూభారతి గ్రామసభలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండలంలోని పొట్ పెల్లిలోని ఎమ్మార్వో సర్పరాజ్ రాజురలోని రైతువేదికలో డిటి రవీందర్ రెవెన్యూ సిబ్బందితో ఈనెల 3నుండి 20వ తేదీవరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి రెవెన్యూ చట్టం 2025 కార్యక్రమాన్ని నిర్వహించడంతో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామపంచాయతీలలో భూములకు సంబంధించిన హద్దులు, పట్టా పాసు బుక్కులపైన భూయజమానుల కుటుంబాలకు సంబంధించిన ఇంటి పేర్లు ఏవైనామార్పులు ఉంటే వాటిని సరిచేసుకోవచ్చు. సాదా బైనమా భూములలో అయినా ఎటువంటి మార్పులున్న, అని గ్రామ సభల్లో హాజరుకాని రైతులు మండల కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఉదయం 9నుండి సాయంత్రం నాలుగువరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండలంలోని ఆయాగ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో సర్పరాజ్,డిటి రవీందర్ తెలియజేశారు.

# పెన్షనర్లకు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** వృద్ధుల సేవలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రత్యేకకౌంటర్ ఏర్పాటుచేసినట్టు బ్రాంచ్ మేనేజర్ సతీష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం కాగజ్‌నగర్ ఎస్‌బిఐ శాఖలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల కోరికను పరిగణలోకి తీసుకొని ఈ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లు అందజేశారు. కౌంటర్ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు జయదేవ్, శివ ప్రసాద్, షేక్ మహబూబ్, ఎం. సుభాష్, సునీల్ కుమార్, డి.విస్తారు, ఓదయ్య, సిహెచ్. శంకర్, కిషన్ కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలు సిద్ధం కావాలి

ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలి..

జిల్లా అక్షరాస్యతను పెంచేలా చర్యలు తీసుకోవాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నిర్మల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ సమన్వయకర్తలతో కలిసి,మండల విద్యాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమవుతుందని, ప్రారంభంనాటికి సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే జూన్ 6నుండి 19వరకు బడిబాట కార్య కమం నిర్వహించబడుతుందని ఇందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల వసతులు, సౌకర్యాలు, ఉపాధ్యాయుల అర్హతలు, పాఠశాలలో విద్యార్థుల ప్రగతి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు మొదలగు అంశాలను వివరించి, పాఠశాలలో విద్యార్థులు నమోదు అయ్యేలాచూడాలన్నారు. తప్పనిసరిగా ప్రతీ గ్రామంలోని గ్రామ విద్యారిజిస్టర్‌ను అప్డేట్ చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మొదట అక్షరాస్యులు అయ్యేలా చూడాలని, తదుపరి గ్రామంలోని అందర్నీ అక్షరాస్యతవైపు నడిపిస్తూ, టాస్, ఉల్లాస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యేనాటికి పాఠశాలలో అన్ని సౌకర్యాలను సరిగా ఉన్నాయో చూసుకొని పాఠశాలను సిద్ధంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ పైనాన్సు అండ్ అకౌంట్ అధికారి రమణారెడ్డి, సమన్వయకర్తలు రాజేశ్వర్, నర్సయ్య, ప్రవీణ్‌కుమార్, సలోమి కరణ, విద్యాశాఖ పర్యవేక్షకులు, శ్రావణి, సీనియర్ సహాయకులు మహేశ్వర్, జూనియర్ నసహాయకులు కృష్ణవేణి, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్‌ఫోన్ రికవరీ

**ప్రజాపక్షం / వాంకిడి:** మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ సూచించారు. మండలంలోని లక్ష్మీ నగర్‌కు చెందిన ఎస్‌కె. రియాజ్ తన వివొటి1 ఫోన్‌ను పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్‌చేసి బాధితుడికి తిరిగి అప్పగించారు. ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్‌పోయినా లేదా దొంగిలించబడినా ప్రతి ఒక్కరూ వెంటనే స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదుచేస్తే మొబైల్‌ను ట్రేస్‌చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు.



## జన్నారం నూతన ఎస్ఐగా గొల్లపల్లి అనూష నియామకం

ప్రజాపక్షం / జన్నారం : జన్నారం నూతన ఎస్ఐగా గొల్లపల్లి అనూషను నియమిస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జన్నారంలో విధులు నిర్వహిస్తున్న గుండేటి రాజ వర్ధన్ బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐగా గొల్లపల్లి అనూష త్వరలో విధుల్లో చేరనున్నారు.

## వశిష్ట హై స్కూల్ లో స్కాలర్షిప్ అడ్మిషన్ టెస్ట్..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : విద్యార్థుల భవిష్యత్ కోసం కొత్త అవకాశాలు అందించే విధంగా ఉత్తమ వేదిక ద్వారా ఈ స్కాలర్ షిప్ టెస్ట్‌లో విద్యార్థులు 75 శాతం వరకు ఫీజు మాఫీతో ఐఐటి,జేఈఈ,నీట్,ఒలంపియాడ్స్ కోర్సులకు,ప్రాముఖ్యత కలిగిన శిక్షణను పొందే అవకాశం కల్పించడంతో పాటు ఈ పరీక్ష రెండవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వర్తిస్తుందని చదివే విద్యార్థులు ఈ పరీక్ష రాసి గరిష్ట డిస్కౌంట్ వెంటనే పొందాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వశిష్ట హై స్కూల్ చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష ఐదవ తేదీ జూన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి చెక్కు అందజేసిన డిసిసి అధ్యక్షుడు..




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ నియోజకవర్గంలోని మామడ మండలంలోని కప్పన్ పల్లి గ్రామానికి చెందిన బుక రాజేశ్వర్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఆసుపత్రికి వెళ్లి రాజేశ్వర్ ను పరామర్శించి ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2,50,000 ఎల్ ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు మంగళవారం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.చెక్కు అందజేసేందుకు కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి రావు కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జూన్ 1 నుండి జూన్ 30 వరకు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లాలోని శాంతి భద్రతల దృష్ట్యా,ప్రశాంతత ను పెంపొందించేందుకు జూన్ 1నుండి 30 జూన్ వరకు,జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు,ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు.నిషేధిత ఆయుధములు అయిన కత్తులు,చాకులు,కర్రలు,జెండా కర్రలు,దుడ్డుకర్రలు,తుపాకులు పేలుడు పదార్థములు,నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు.ప్రజలకు ఇబ్బంది,చిరాకు కలిగించేందుకు దారితేసే పబ్లిక్ మీటింగ్ లను,జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేదం.రాళ్ళను జమ చేయుట,ధరించి సంచరించుట వంటివి నిషేదం,లౌడ్ స్పీకర్‌లు,డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి సుభాష్




ప్రజాపక్షం / ఆసిఫాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వసతులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ మండల విద్యాశాఖాధికారి (ఎంఇఓ) సుభాష్ కోరారు. టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న ప్రచార జాతలో భాగంగా మంగళవారం మండలంలోని ఇప్పల్ నవేగాం, తెనుగుగూడ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద 'బడి మనదే బాధ్యత మనదే' అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఓ సుభాష్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించామని తెలిపారు. పూర్తిస్థాయిలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉష్కన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఇందురావ్, జిల్లా కార్యదర్శి హేమంత్ షిండే, జిల్లా కోశాధికారి రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సలీం తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలి

### జిల్లా పంచాయితీ అధికారి భిక్షపతి



ప్రజాపక్షం / పెంచికల్‌పేట : పెంచికల్‌పేట జడ్‌పిహెచ్ ఎస్ పాఠశాలలో మంగళవారం ఎంపిడిఒ అధ్యక్షతన త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వర్షాలు, సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి హాజరై మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టడంలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, త్రాగునీటి సరఫరాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ వాడాల్సిన మోతాదు, నీటి లీకేజీల నివారణ గురించి తగు సూచనలు చేశారు. అంతేకాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం, సైడ్ డ్రెయిన్ల పూడికతీత, దోమల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. గ్రామంలో బడిబాట కార్యక్రమం విజయవంతం కావాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాలో తీసుకోవాల్సిన చర్యలపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర గ్రామస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి ఆరోగ్యం, పారిశుద్ధ్యం విషయంలో మండలాన్ని ముందు వరసలో నిలపాలని కోరారు. ముంపు ప్రాంతాల కార్యదర్శులు ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు విపత్తులకు సంబంధించిన సమాచారాన్ని రెవెన్యూ సిబ్బందికి తెలియజేయాలని తహశీల్దారు కోరారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్, తహశీల్దారు పుష్పలత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ హసీనా, మెడికల్ ఆఫీసర్ అర్చిన్, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, కారోబార్లు, పోలీస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిర్మల్ డిపోను సందర్శించిన ఆర్ఎం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ కు బదిలీ పై వచ్చిన రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ ఈ రోజు నిర్మల్ డిపోను సందర్శించారు.నిర్మల్ డిపోమేనేజర్ కే.పండరి రీజనల్ మేనేజర్ ను శాలువాతో సత్కరించి బొకే ను అందచేశారు.డిపోలోని అన్ని సెక్షన్లు పర్యావేక్షించారు.పలు ఫైల్‌లను తనికీ చేశారు.రీజియన్ లోనే ఉత్తమ డిపో అయినా నిర్మల్ డిపోను రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా ఉంచాలని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ దేవాపాల,అసిస్టెంట్ ఇంజనీర్(ఎమ్) నవీన్ కుమార్,టి.ఐ2 వి.జి.రెడ్డి స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.

### పొరిపెల్లి లో బస్ పాస్ మేళా..

లక్ష్మణచందా మండలం పొరపెల్లి గ్రామంలో నిర్మల్ డిపోమేనేజర్ కే.పండరి ఆదేశానుసారం బస్ పాస్ మేళా నిర్వహించారు.అర్హులయిన 20 మంది దివ్యాంగులకు ప్రయాణములో 50 శాతం రాయితీ తో కూడిన బస్ పాసులను అందజేశారు.ఈ బస్‌పాస్ డీలక్స్,ఎక్స్‌ప్రెస్,పల్లెవెలుగు బస్సులలో ప్రయాణములో 50 శాతం రాయితీ తో ప్రయాణించవచ్చని ఇంకా గ్రామములో దివ్యాంగులు బస్ పాస్ లు లేని వారు సదరం సర్టిఫికెట్ జిరాక్స్,ఆధార్ కార్డ్ జిరాక్స్ ఒక ఫోటో 50 రూ.లు తీసుకొని వచ్చి పాస్ పొందాలని విలేజ్ బస్ ఆఫీసర్ టి.వి.రమణ తెలిపారు.కార్యక్రమంలో గ్రామ వీడిసి సభ్యులు నర్సయ్య,లింగారెడ్డి,శంకర్,దివ్యాంగు లు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టి కేసుల్లో వేగంగా న్యాయం కోసం చర్యలు తీసుకోవాలి

### మంచిర్యాల డిసిపి భాస్కర్



ప్రజాపక్షం/ మంచిర్యాల : ఎస్సి, ఎస్టి కేసుల్లో నేరస్థులకు శిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎస్సి, ఎస్టి కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. రమణా రెడ్డితో కలిసి సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టి కేసుల్లో సాక్షులను సకాలంలో న్యాయస్థానం ముందు హాజరుపరచడం, విచారణలో జాప్యం లేకుండా చూడడం, బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం అవసరమన్నారు. అట్రాసిటీ కేసులతో పాటు ఇతర కేసులను కూడా పరిశీలించి, విచారణను వేగవంతం చేసే విధానంపై చర్చించారు. కోర్ట్ డ్యూటీ అధికారులు, కోర్ట్ లైజన్ ఆఫీసర్లు, కేసు పరిశోధన అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు, కోర్ట్ డ్యూటీ అధికారులు, కోర్ట్ లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ నిర్వాహకులు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ప్రభుత్వ అధికారులు విద్యార్థులకు జారీ చేసే వివిధ రకాల ధ్రువపత్రాలను అందించే మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీసేవ కేంద్రాల ద్వారా విద్యార్థులకు కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు అనేక ఇతర సర్టిఫికెట్లను అందిస్తున్నారు. ఈ ధ్రువపత్రాల జారీ కోసం ప్రభుత్వం కనీసంగా రూ. 45 ఛార్జీని నిర్ణయించింది. అయితే జిల్లా కేంద్రంలోని పలు మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఒక్కో ధ్రువపత్రం కోసం రూ. 100 నుంచి రూ. 200 వరకు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అధిక వసూళ్ల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని వారు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, ఇలా భారీగా డబ్బులు వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించాలి..




ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : ఖానాపూర్ నియోజకవర్గం లోని నాణ్యమైన మంచి చదువు కావాలంటే మన ఊరు ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పెంట అశోక్ అన్నారు.మంగళవారం మండలంలోని మస్కాపూర్,సుర్జాపూర్,గోసంపల్లి,దిల్వార్పూర్,సత్తనపల్లి,తర్లపాడ్ లో పిల్లల నమోదు కై ఎన్రోల్మెంట్ జాతను నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిస్తే సర్వతోముఖాభివృద్ధి చెందుతారని అన్నారు.అన్నిరకాల సౌకర్యాలు ప్రభుత్వ బడిలోనే ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట అశోక్,జిల్లా కార్యదర్శులు భూక్య రాజునాయక్,అంబటి నారాయణ,కాట్లే బాపురెడ్డి,గుజరాతీ వినోద్‌కుమార్,గాజర్ల నారాయణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## భూముల పరిష్కారానికి రైతు సదస్సులు

**ప్రజాపక్షం– భీమ్‌గల్ :** భూముల సమస్యలతో రైతులు ఎన్నోండ్లుగా ఇబ్బందులు గురౌతున్న నెపథ్యంతో రాష్ట్ర సర్కారు రైతుబ సదస్సులతో వాటిని పరిష్కరించేలా చర్యలను చెపట్టింది.ఇందులో భాగంగా భూభారతితో ఈ సమస్యకు పరిష్కరం చూపెలా అడుగులు వెస్తుంది. మంగళవారం నాడు రైతు సదస్సులతో రైతుల నుండి ఆర్జీలను తాసీల్దార్ షబ్బీర్ స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలోని సర్వసమాజ్ కమిటి భవనం నందు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య,కాంగ్రెస్ నాయకులు మల్లెల లక్ష్మణ్,సతీష్,మోహన్ ,హరీష్ తదితరలు పాల్గోన్నారు.

## పెస్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్‌కు మాకు ఎలాంటి సంబంధం లేదు

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పట్టణంలో ఇటీవల నెలకొన్న ప్రెస్‌క్లబ్ సంప్రదాయాలలో భాగంగా సీనియర్ జర్నలిస్టులైన చుక్కయ్య గారి చిరంజీవి, సయ్యద్ జాఫర్ అలీ అనే వారు ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సభ్యత్వం ఉన్నప్పటికి తమ వ్యక్తిగత కారణాల వల్ల ఆ క్లబ్బు సభ్యత్వానికి రాజీనామాలు చేసినట్టు వారు ప్రకటించారు. ఇదివరకే చిరంజీవి ఆ క్లబ్‌కు ఉపాధ్యక్షుడుగా పనిచేసినట్టు వారు తెలిపారు. ఇప్పటివరకు మాకు ఏ ప్రెస్‌క్లబ్‌తో సంబంధం లేదని పత్రికా ముఖంగా ఓ ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టులు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

### నూతన కమిటికి కృతజ్ఞతలు తెలిపిన గత కమిటి పాలకవర్గం




**ప్రజాపక్షం / ఆర్మూర్:** నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన కమిటి సభ్యులందరు గత పాలక వర్గానికి మంగళవారం ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెమ్, కార్యదర్శి తమ్మి వినోద్ మాట్లాడుతూ తాము చేయవలసిన పనులు సభ్యులందరికి ఉపయోగపడే విధంగా ఉండాలని దీనికి సభ్యులందరి సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు స్థలాల విషయంలో ప్రభుత్వంతో సానుకూలంగా పోరాడి సాధించుకుంటామని అలాగే నూతన కమిటిలోకి గౌరవ అధ్యక్షులుగా అమృతాల శ్రావణ్‌ను, సలహాదారులుగా శిఖరి శ్రీనివాస్, బి. మహేశ్‌లను తీసుకోవడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి సభ్యులు ప్రేమ మమకారాలతో కుటుంబ సభ్యుల వలే కలిసి మెలిసి ఉండాలని వారన్నారు. గెలుపు ఓటములు సహజమని అన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్, ఉపాధ్యక్షులు చిరంజీవి, కోశాధికారి లిక్కి శ్రావణ్, సంయుక్త కార్యదర్శి పి.ముఖేష్, మాజీ ఉపాధ్యక్షులు ముద్రకోల వినోద్ కుమార్, మాజీ కోశాధికారి గుజూరు మహిపాల్, గంగా మోహన్, మనోహర్, భారద్ గణేష్, కిరణ్, అరుణ్ కుమార్, సూరిబాబు, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## జంలం చెరువును ముదిరాజ్ సంఘానికి అప్పగించాలని డిమాండ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జంలం గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు తమ గ్రామంలోని సుమారు 30ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువును ఎడపల్లి మత్స్యకార సోసైటీ అక్రమంగా అక్రమించుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువును తమకు అప్పగించాలని వారు రెవెన్యూ శాఖ అధికారులను వారు కోరుతున్నారు. ఈ మేరకు ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రికి మెమోరండం అందచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సున్నపు ఒడ్డెన్న మాట్లాడుతూ.. జంలం గ్రామంలో దాదాపు 100ముదిరాజ్ కుటుంబాలు నివసిస్తున్నాయని, ప్రత్యేక రెవెన్యూ గ్రామమైన జంలం శివారులో రెండు చెరువులు ఉన్నాయని, వాటిలో పెద్ద చెరువు తమకు జీవనాధారమని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ చెరువు ఎడపల్లి మత్స్యకార సోసైటీ ఆధీనంలో ఉండటంతో తాము ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్నారు. ఈ విషయమై రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు విచారణ చేపట్టి, చెరువును జంలం ముదిరాజ్ కులస్తులకు అప్పగించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేగాకుండా గ్రామానికి ఇరువైపులా ఉన్న రెండు చెరువు కట్టలపై ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు నాటి, తమ కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కూడా వారు కోరారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని జంలం ముదిరాజ్ సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వై.జనార్ధన్, కోశాధికారి అశోక్, మల్లేష్, రమేష్, రాజు, స్వామి, అబ్బయ్య, నరేందర్, సుభాన్ తదితరులున్నారు.

## ఖానాపూర్‌లో వందరోజుల క్లీన్ డ్రైవ్ పనులు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** స్వచ్ఛ నిజామాబాద్, వందరోజుల క్లీన్ డ్రైవ్‌లో బాగంగా నిజామాబాద్ మునిసిపల్ పారిశుద్య కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చిందని మునిసిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం జూన్ 3వ తేదీ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం వందరోజల ప్రణాళికలో భాగంగా ఖానాపూర్‌లో క్లీన్‌డ్రైవ్, రోడ్లు ఊడ్చడం, మానిక్‌బండార్‌లో మురికి కాలువలో దోమల బెడద నివారణకు ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. కార్యక్రమంలో జయకుమార్, సాజిద్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెస్టేజ్ హాస్పిటల్ వైద్యుల అరుదైన చికిత్స



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రెస్టేజ్ ఆస్పత్రిలో రోగికి పునర్జన్మ ప్రసాదించారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న రోగి ప్రాణాలు కాపాడి రికార్డు సృష్టించారు. మంగళవారం ప్రెస్టేజ్ ఆస్పత్రిలో ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ ప్రతిమారాజ్, నెప్రాలజీ వైద్యులు మోసీన్‌లు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎడపల్లి మండలం కుర్నాల్లి గ్రామానికి చెందిన నవీన్ (35) శరీరంలోని ప్రధానమైన అవయవాలైన కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, గుండె, నాడీ వ్యవస్థ పని చేయకపోవటంతో ఆస్పత్రికి తీసుకవచ్చారు. కుటుంబానికి తానే బరువు బాధ్యతలు నిర్వర్తించే ఇంటి పెద్దమనిషి ఒకేసారి చావు బతుకుల వైపు పరుగులు తీస్తుండగా, చివరి నిమిషంలో కుటుంబ సభ్యులు ప్రెస్టేజ్ ఆస్పత్రికి తీసుకవచ్చారు. ప్రెస్టేజ్ ఆస్పత్రి వైద్యులు రోగి చికిత్స పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపి వైద్యపరంగా ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యం అందించారు. వైద్యులు అందించిన సేవల పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. లక్షలో ఒకరికి మాత్రమే నరాల బలహీనతకు సంబంధించిన గులియం బ్యారీ సింద్రోమ్ అనే వ్యాధి సోకుతుందని నవీన్ అనే పేషెంట్‌కు సోకడం విచారకరమని వైద్యులు వాపోయారు. గుండె కిడ్నీ నరాల బలహీనత వంటి ప్రధానమైన అవయవాలతో బాధపడుతున్న నవీన్‌ను మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. దయాలసిస్‌తో కిడ్నీ ఫంక్షనింగ్ చేయటంతో పాటు నరాల బలహీనత, హార్ట్, కిడ్నీ, లివర్ ఫంక్షన్‌ను మెరుగుపర్చామన్నారు. తక్కువ ఖర్చుతో పూర్తి ఆరోగ్యంతో సాయంత్రం డిశ్చార్జి చేశామని ప్రతిమారాజ్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆస్పత్రి వైద్యులు వినోద్, డైరెక్టర్ కైఫ్ అలీ పాల్గొన్నారు.

## విత్తనాలు పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభు త్వం వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్, అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండలంలోని అన్ని గ్రామాల రైతులకు ఒక గ్రామం నుంచి ముగ్గురు రైతులకు మూల విత్తనాలు వరి(ఆర్‌డిఆర్ 1200), పెసరా (ఎంజీజీ347)రకాలను రైతులకు అందచేశారు. ఈ మూల విత్తనాలు రైతులు సాగు చేసి అధిక దిగుబడి పొందిరాబోయే యాసంగి సీజన్‌లో మిగతా రైతులకు ఈ మూల విత్తనాలు సరఫరా చేసి అధిక దిగుబడులు సాధించడానికి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్, కెవికె రుద్రూర్ శాస్త్రవేత్త జయప్రకాష్, ఎఈఓలు శ్రీలత, రంజిత్, మహేష్, లక్‌పతి, రైతులు మహిపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘరానా దొంగల ముఠా అరెస్ట్

### 15 తులాల బంగారు సొత్తు, వాహనాలు స్వాధీనం




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్‌తో సహా వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 15 తులాల బంగారు సొత్తు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా కమీషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సాయిచైతన్య వివరాలను వెల్లడించారు. ఇటీవల 6వ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న కేసులపై విచారణ చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అమీర్ అనే వ్యక్తి జిల్లా కేంద్రంలోని పలువురిని పరిచయం చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు సీసీ ఫుటేలజీ ఆధారంగా మహ్మద్ అమీర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వరుస చోరీల సంఘటనలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో 8 మంది దొంగల ముఠాను అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం 24దొంగతనాల కేసులు నిజామాబాద్‌లో చేసినట్లు విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. చోరీకి పాల్పడగా వచ్చిన సొత్తును షేక్ వసీంకు ఇచ్చేవారని అయినా తనకు పరిచయం ఉన్న మల్కాపూర్‌కు చెందిన మోహన్‌కు అమ్మేవాడని, ఇలా వచ్చిన నగదును అందరూ కలిసి పంచుకునేవారని సిపి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మహ్మద్ అమీర్‌తో పాటు జిల్లాకు చెందిన మహ్మద్ అబ్దుల్, షేక్ వాసిం, సయ్యద్ రియాజ్, జావిద్ ఖాన్, షేక్ సోహెల్, ఎండి.ఆసిఫ్, మాలోత్ మోహన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు. వీరిలో షేక్ సోహెల్ గతంలో ఏడు కేసులలో నిందితునిగా ఉన్నాడని ఇతనిపై హత్య కేసు కూడా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మహ్మద్ అమీర్ 21 నిందితునిగా ఉన్నట్లు తెలిపారు. నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాలలో మొత్తం 39 కేసులు ఈ ముఠాపై నమోదైనట్లు సీపీ పేర్కొన్నారు. నిందితుల నుండి 15 తులాల బంగారం గొలుసులు, షిఫ్ట్ డిజైర్ కారు, పల్సర్ బైక్, హోండా షైన్ బైక్, ఫ్యాషన్ ప్లస్ బైక్‌లను స్వాధీనపర్చుకున్నట్లు సీపీ తెలిపారు. దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకోవటంలో ప్రతిభ కనబరిచన సౌత్ రూరల్ సిఐ సురేష్‌కుమార్, 6వ టౌన్ ఎస్సై వెంకట్రావు తదితర సిబ్బందిని సీపీ అభినందిస్తూ క్యాష్ రివార్డులను బహుకరించారు

# పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం మోర్తాడ్, ఏర్గట్ల ప్రభుత్వ పాఠశాలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి తెలిపారు. రెండు మండలాలకు కలిపి 12వేల పుస్తకాలు రాగా అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని ముల్లంగి గ్రామానికి చెందిన టిప్పర్‌తో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు లక్ష్మణ్ మాదాపూర్ నుండి ముల్లంగి వైపు టివిఎస్ ఎక్సెల్ బైక్‌పై ఉదయం 7 గంటల సమయంలో వెళుతుండగా మాదాపూర్ గ్రామశివారులో మూలమలుపు వద్ద అతనికి ఎదురుగా వస్తున్న జన్నెపల్లి గ్రామానికి చెందిన రాజు టిప్పర్ డ్రైవర్ దాసు అతివేగంగా మాదాపూర్ వస్తుండటంతో ఒక్కసారిగా ఎక్సెల్‌ని ఢీకొట్టాడు. తీవ్ర గాయాలు కావటంతో ఆస్పత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో చనిపోయారని తెలిపారు. ఈ సంఘటనపై మృతుని కుమారుడు బూరోల్ల రాజు ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

# షాపూర్ మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు




**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామ శివారులో షాపూర్ గ్రామానికి చెందిన సుమలత ను హత్య చేసిన ఆలూరు గ్రామానికి చెందిన పల్లెపు పెద్ద గంగాధర్‌ను అదుపులోకి తీసుకొని సోమవారం అరెస్టు చేసినట్టు ఆర్మూర్ సిఐ శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మృతురాలు సుమలత నందిపేట్‌కు కూరగాయల కోసం వస్తే నిందితుడు గంగాదర్ ఆమెకు మాయ మాటలు చెప్పి అయిలాపూర్ శివారుకు తీసుకువచ్చి అత్యాచారం చేయబోగా మృతురాలు ఎదురుతిరగడంతో హత్యచేసినట్టు ఒప్పుకున్నాడని సిఐ తెలిపారు. నందిపేట్ ఎస్ఐ చిరంజీవి, బృందం పరిశోధన జరిపి ఆధారాలు సేకరించి మంగళవారం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని ఆయన తెలిపారు

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్




**ప్రజాపక్షం/ఎడపల్లి:** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతో దోహదపడతాయని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జమ్లం గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 20వ తేది వరకు జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు కొనసాగుతాయని వివరించారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రొహిబిటెడ్ జాబితా మార్పు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట ఉన్న భూముల మార్పు తదితర అంశాల కోసం భూ భారతి ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని, దశాబ్దాల నుంచి పెండింగ్ ఉన్న సాదాబైనామాలకు పరిష్కారంతో పాటు అసైన్డ్ భూములకు పట్టాలు అందచేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని కోసం మండల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ఆయా గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దత్తాత్రి, ఆర్ఐ జై ప్రకాష్, సర్వేయర్లు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## ఎడపల్లిలో 25క్వింటాళ్ల సన్న బియ్యం స్వాధీనం



**ప్రజాపక్షం/ఎడపల్లిః**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో సన్న బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసే సన్న బియ్యం నిజామాబాద్ నుంచి బోధన్ వైపు అక్రమంగా తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ సమాచారం మేరకు ఎడపల్లి మండలంలోని సాటాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జమ్లం గేట్ నుంచి సాటాపూర్ ఎక్స్ రోడ్డు మధ్యలో నంబర్ ప్లేటు లేని ఒక మహేంద్ర పికప్ వాహనం పట్టుకొని ఆపి అందులోని డ్రైవర్‌ను విచారించగా, ఆర్మూర్ నుంచి ధర్మాబాద్ వైపు వెళ్తున్నట్లుగా తెలియచేశాడు. అయితే వాహనంలోని బ్యాగులను తనిఖీ చేయగా, అందులో సన్న బియ్యం ఉన్నట్లు గుర్తించారు. అక్రమంగా తరలిస్తున్న ఈ బియ్యాన్ని వెంటనే ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న బియ్యం సుమారు 25క్వింటాళ్లు ఉంటుందని ఎస్సై వంశీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటుతో

# రైతుల్లో ఆనందోత్సాహాలు

## రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సారెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి భవనం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడంతో పసుపు రైతుల్లో ఆనందోత్సహాలు వ్యక్తమవుతుందని రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం మేరకు జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని జాతీయ పసుపు బోర్డు ఏర్పాటును స్వయంగా పిఎం మోడీచే ప్రకటన చేయించి మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ దానికి ప్రత్యేకంగా కార్యాలయ భవనం లేకపోవటంతో ఎంపీ అరవింద్ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు చేసిన విజ్ఞప్తి మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు స్పందించి జిల్లా కేంద్రంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి భవనాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం హర్షించదగ్గ విషయమని జాతీయ పసుపు బోర్డు కార్యాలయ భవనం ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు తెలంగాణ రైతు వేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వామిజీ ఆశ్రమానికి నిప్పు పెట్టిన అగంతకులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మోపాల్ మండలం సిర్పూర్ గ్రామశివారులోని సర్వే నెం. 602 లో అవధూత నిర్మలానంద స్వామి ఏర్పాటు చేసుకున్న ఆశ్రమానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సోమవారం అర్ధరాత్రి ఆగంతకులు నిప్పు పెట్టి తగలబెట్టడం పట్ల స్వామిజీ భక్తజనం ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత భూమిని కబ్జా కోసమే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్వామిజీ భక్తులకు మోపాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# లబ్దిదారులకు సిఎంఎఫ్ఆర్ చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/బోధన్ :** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందచేశారు. అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన 10మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందచేశారు. పేద ప్రజల మెరుగైన ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు పాషా మొహీనుద్దీన్, నాయకులు శరత్ రెడ్డి, హరికాంత్ చారి, దాము, చిత్రాల చిన్న పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత

**ప్రజాపక్షం/వీణవంకః** వీణవంక మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం వీణవంక పిహెచ్‌సి ఆద్వర్యంలో వైద్య శిబిరాన్ని అడిషనల్ డిఎంహెచ్‌వో డా.సుధారాజేంద్ర సందర్శించారు. ఉచిత వైద్య పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డా.వరుణ మాట్లాడుతూ వీణవంక ఉపకేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్‌క్యాంపు నిర్వహించడం జరిగిందని, హెచ్ఐవి సిఫిలిస్ పరీక్ష, హెచ్‌బిఎస్‌టి వైరల్ స్క్రీనింగ్, టిబి శాంపిల్స్ కలెక్షన్ పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.చందు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్, కంట్రోలర్ డా.సురేందర్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలున్నారు.

# విత్తనకిట్లు పంపిణీ



**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మం డల కేంద్రంలో సోమవారం గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం, నినాదంలో భాగంగా విత్తన కిట్లు అయిలాపూర్ సహకార సంఘ అధ్యక్షుడు మీసాల సుదర్శన్ రైతులకు పంపిణీ చేశారు. వరి ఆర్‌డిఆర్, 1200 రకం, పేసర్లు ఎంజిజి... 247 రకం విత్తన కిట్లు ప్రతి రైతుకు ఒక్కొక్కటి అందజేసినట్లు మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న భవాని తెలిపారు. నాణ్యమైన ఈ కిట్లు వాడితే దిగుబడి పెంచుకోవచ్చని , రెండు మూడు సంవత్సరాలు వాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో రుద్రూర్ శాస్త్రవేత్త ప్రశాంతి కొన్ని సూచనలు ఇచ్చారు. ఏ.ఈ.ఓలు, రైతులు పాల్గొన్నారు.